# అన్వేషి వ్యాస రచన పోటీ - 2013
# విషయం : జ్యోతిరావు ఫూలే రచించిన గులాంగిరి

ఆధునిక భారత దేశ చరిత్రలో బ్రాహ్మణ ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించిన జ్యోతిరావు ఫూలే పందొమ్మిదవ శతాబ్ధపు మధ్య భాగంలో రచించినదే “గులాంగిరి” పుస్తకం. అన్ని వర్గాల ప్రజలకి సమాన మానవ హక్కులుండాలని మొట్టమొదటిసారి ప్రతిపాదించిన రచన. ఇది అత్యంత ప్రజాదరణ పొందిన ఈ రచనను తెలుగు మేధావి వర్గం తగినంత లోతుగా పరిశీలించలేదన్నది నిజం. ఆ గ్రంధం ముఖ్య ఉద్దేశాలు మరియు సమకాలీన ప్రాముఖ్యతలను పరిశీలిస్తూ వ్యాసరచన చేయవలసిందిగా అన్వేషి మన రాష్ట్రంలో పరిశోధక విద్యార్థులను (ఎమ్.ఫిల్/పి.హెచ్‌డి) ఆహ్వానిస్తోంది. ఫూలే బ్రాహ్మణిజాన్ని ధిక్కరించడానికి అనుసరించిన చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక విమర్శనను వ్యాసాలలో చర్చించాలి. గత 150 ఏళ్ళలో సిద్ధాంత పోరాటాలలో జరిగిన ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక మార్పుల నేపథ్యంలో కుల వర్గ మత స్వరూపాలు ఎలా మారాయి? మారుతున్న కుల ఆధిపత్య స్వరూపాలని అంచనా వేయటానికి ఫూలే అవగాహన ఎట్లా ఉపయోగపడుతుంది?

ప్రతీ వ్యాసం ఐదు వేల పదాల నిడివితో ఉండాలి. తెలుగులో కానీ, ఇంగ్లీషులో కానీ రాయవచ్చు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులుగా తమ పేరు నమోదు చేసుకున్న వారు మాత్రమే ఈ పోటీకి అర్హులు. అక్టోబరు 15 లోపల పూర్తి చేసిన వ్యాసాలను అన్వేషి ఆఫీసుకు పంపించాలి. తదుపరి ఎంపిక చేసిన వ్యాస రచయితలకు వ్యక్తిగత ఇంటర్వ్యూ కూడా ఉంటుంది. దీని తరువాత ఎంపికయిన మూడు అత్యుత్తమ వ్యాస రచయితలకు రూ.10,000/- నగదు బహుమానంతోపాటు సర్టిఫికెట్ కూడా ఇవ్వబడుతుంది.

**వ్యాసాలు ఈ క్రింది చిరునామాకు పోస్టులో కానీ, వ్యక్తిగతంగా లేదా ఈమెయిల్ ద్వారా కానీ పంపవచ్చు.**
**“అన్వేషి వ్యాస రచన పోటీ - 2013” అని కవరుపై మరియు ఈమెయిల్ సబ్జెక్ట్ టైటిల్‌గా రాసి పంపగలరు. వీటితోపాటుగా మీ పోస్టల్ అడ్రస్సు మరియు మీ ఫోన్ నెంబరును కూడా పంపగలరు.**
**వ్యాసాలు అందవలసిన చివరి తేది: అక్టోబరు 15, 2013**


చిరునామా :
అన్వేషి రీసెర్చ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్,
2-2-18/49, డి.డి.కాలనీ, బాగ్ అంబర్‌పేట్,
హైదరాబాద్ - 500 013
ఫోన్ నెం. 040 - 27423690